
నవలిక
విరిగిన అలలు
కథారచన నవల నవలికల్లో స్వర్ణపతక విజేత
నంద్యాల వెంకటేశ్వర రావు

# కోనసీమ రుక్మిణి - కాలిఫోర్నియా కృష్ణుడు

**First Edition**

**Author**

Nandula Venkateswara Rao

**Title of the Book:** కోనసీమ రుక్మిణి - కాలిఫోర్నియా కృష్ణుడు

**First Edition - 2025**

**Copyright 2025 © Nandula Venkateswara Rao**

No part of this book may be reproduced or transmitted in any form by any means, electronic or mechanical, including photocopy, recording or any information storage and retrieval system, without permission in writing from the copyright owners.

**Disclaimer**
The author is solely responsible for the contents published in this book. The publishers don't take any responsibility for the same in any manner. Errors, if any, are purely unintentional and readers are requested to communicate such errors to the editors or publishers to avoid discrepancies in future.

**E-ISBN : 978-93-7020-089-0**

**MRP : Rs.240/-**

**Publisher, Printer & Distributor:**
Selfypage Developers Pvt Ltd.,
Pushpagiri Complex,
Beside SBI Housing Board,
K.M. Road Chikkamagaluru, Karnataka.
Tel.: +91-8861518868
E-mail: info@iipbooks.com

**IMPRINT: IIP Iterative International Publishers**

**For Sales Enquiries:**
Contact: +91- 8861511583
E-mail: sales@iipbooks.com

# ముందుమాట

కోనసీమ రుక్మిణీ – కాలిఫోర్నియా కృష్ణుడు, నవలకు మూలం కోనసీమ, అందులో సంప్రదాయాలు, బ్రాహ్మణ సంప్రదాయాలు ఇంకా నిలబడుతున్న ప్రాంతం కోనసీమ. కొబ్బరి తోటలు, కంద, అరటి వరి కాకుండా ఇతర వాణీజ్య పంటలుతో అలరారే సస్యశ్యామలమ్మైన గోదావరి, ఒకవెపు సముద్రం.పిఉల్ల కాలువలు పంటల్ని సస్యశ్యామలం చేస్తుంటే వరదకు ఒండ్రుమట్టి కొట్టుకువచ్చి పొలాలకు జీవం కలగజేస్తుంటే,సొంత ఇల్లు, నాలుగు కొబ్బరి చెట్లు ఉన్న కుటుంబం కోనసీమలో కాపురం చెయ్యచ్చు.

మండువాలోగిళ్ళు,ప్రశాంత వాతావరణం ఈరోజుకీ బ్రాహ్మణ అగ్రహారాలలో వినిపించే వేదఘోషతో పవిత్ర క్షేత్రం కోనసీమ. కోనసీమ ఆడబడుచులు చక్కని అందగత్తెలు, ఈనాటి అత్యాధునిక అలంకరణలకు ఎక్కువ పోకుండా కనుమక్కుతరుతో సహజ సౌందర్యంతో భాసించే చక్కటి ఆడబడుచులు.

బ్రాహ్మణ్యానికి సంఘం లో ఏదన్నా సమస్య తలపడితే పూర్వం పీఠాదిపతులనుంచి ఆంక్షలు తెప్పించేవారు. ఇది చాలా కాలం సాగింది. కోనసీమలో చక్కని పర్శాంత వాతావరణం. తన అందం దాచుకుని చంద్రుడు, గోదావరి సడిలేని సన్నని కెరటాల మీద ప్రతిబింబిచే చంద్రకాంతి గోదావరి మధ్యలో ఇసుకదిబ్బలు, గూడు పడవలు, కోనసీమ లో ఉండేవాళ్ళు అద్రుష్టవంతులు. వాళ్ళకు బయట కుతంత్రాలు తెలియవు.

కానీ ఎందుకో జనం మాత్రం కోనసీమ జనం అంటే భయపడతారు. మానాన్న ఆఫీసువాళ్ళు సైతం కోనసీమ ట్రాన్స్ ఫరు అంటే ఖంగారు పడతారు.

రాముడు ముక్తేశ్వరం రేవు దాటగానే కోనసీమలో అడుగుపెట్టాడట. అప్పటిదాకా అన్నగారి మూటా ముల్లె మోసిన లక్ష్మణస్వామికి ఒక్కసారిగా చిరాకు కలిగింది.

వెంటనే ఆ మూటా, ముల్లె కింద పారేసి, రాముడ్ని ఏమయ్యా నీ మూటా, ముల్లె మోయడానికి నేనేమైనా నీ నౌకర్నా, నువ్వే మోసుకో అని చిరాకు పడ్డాడట.వాళ్ళు సఖినేటిపల్లి రేవు దాటేసరికి సామాన్లు రాముడు మ్రోస్తుండటం చూసి అమ్మో ఇదేమిటన్నా, నేనుండగా నువ్వు మ్రోస్తున్నావని పశ్చాత్తాపపడి సామాన్లు తీసుకున్నాడట.

సీత ఏదో అడగబోతే రాముడన్నాడట, చెలీ అది మనం నడచిన నేల మహత్యం, అది కోనసీమ అన్నాడట.

ఇక్కడ మనుషులను చూస్తే అందరికీ భయం.

చిలకమర్తి, కందుకూరి వారి ప్రహసనాల్లో చక్కగా పప్పు మామిడి కాయ, పనసపొట్టు కూర, కందా బచ్చలి కూర, కొత్తావకాయ, మామిడిపళ్ళూ, పనసతొనలతో భోమ్చేసి, అరగుమీద అంగవస్త్రం వేసుకుని ఓ కునుకు తీసి లేచిన బ్రాహ్మడి తలలో ఏమీ తోచక ఆలోచన మొదలవుతుంది.ఎదురుగా సరిహద్దురాయిని తన జాగాలోకి కొద్దిగా మార్చుకుని, ప్రక్కవాడు తన జాగాలోకి వచ్చాడు అని ఓ పిటీషను పారేస్తాడు. ఆపైన రెండు సంవత్సరాలు సరదాగా కేసు నడిచి రెండు కుటుంబాలకూ

రెండు ఎకరాలు ఖర్చయి కాలక్షేపం అవుతుంది. అలాగే ప్రహసనాల్లో కనకయ్య పంతులు కంతి అని ఉంది.

“ఇద్దరు స్నేహితులు ఇరవై ఏళ్ళ తర్వాత కలుస్తారు. మాటల సంధర్భం లో గురువుగారు తమ ఇద్దరి చేత వీపు గోకించుకున్నప్పుడు అక్కడ కంతి ఉండేదని, ఆ కంతి నిమ్మకాయంత అని ఒకడంటే, కాదు దబ్బకాయంత అని ఇంకోడు దెబ్బలాడుకుని కోర్టుకి ఎక్కి, చెరో రెండు ఎకరాలు అమ్ముకుంటారు.”

ఈ వ్యంగ్య రచనలమూలంగా భయపడినా, కోనసీమ కొబ్బరి ఊట నీళ్ళల్లో ఆ లౌక్యం ఉంది.

ముగించేముందు మా చిన్నప్పటి ముచ్చట ఒకటి చెబుతాను.

మేము అగ్రహారం వీధిలో ఉండేవాళ్ళం. ఆ వీధిలో అప్పటికే ఏడుగురు సంతానం తో ఉన్న గ్రుహిణి, బోరుకొట్టి ఒక ఇరవైమూడేళ్ళ కుర్రాడితో వెళ్ళిపోయి, మూడు సంవత్సరాలు దేశమంతా చూసి వచ్చింది.ఆ మొగుడు ఏమ్ చేస్తాడు, ఆవిడ్ని మన్నించేశాడు. కానీ కోనసీమ బ్రాహ్మణ్యం వాళ్ళని వెలివేసింది.

ఆతర్వాత ఊళ్ళో ఒకరింట్లో పెళ్ళి జరిగింది. భోజనాలు మొదటి పంక్తి లేచింది. ఈలోగా ఒక పుకారు వంట చేసిన వాళ్ళలో ఒక బ్రాహ్మణావిడ ఈ వెలివేసినవాళ్ళ తాలూకూ అని.

అంతకుముందు భోజనం చేసినవాళ్ళు అపవిత్రులయ్యారు, చెయ్యనివాళ్ళు పవిత్రులయ్యారు. మా నాన్నగారు వెళ్ళిన కొత్తాలో ఈ రెండువర్గాల్లూ వాళ్ళ ఇళ్ళలో ఫంక్షనుకి పిలిచారు. మా నాన్నగారు ఇద్దరి ఇళ్ళలో భోజనానికి వెళ్ళారు.

ఇలాంటి చిన్న విషయాలకు నవ్వుకుని నాన్నగారు వ్యంగ్యమైన ఈ నవల రాశారు.

ఇది ఎవరినీ కించపరకచడానికి కాదు. ఒకనాడు లోకం ఎలా ఉందో చెప్పడానికి. మా చిన్నతనం అంతా కోనసీమలోనే గడిపాం. తాతలు, అమ్మమ్మలు, పెద్దమ్మల కొడుకులు, కూతుళ్ళు బంధుజనం అందరి ఆప్యాయతలూ చవిచూశాం- అన్నందించాం.

ఇక విరిగిన అలలు గురించి చెప్పేదేముంది. నాన్నగారు రాసిన మొదటి నవలిక, దానికి అక్కినేని లిటరరీ ఎవార్డు, కథారచనలో స్వర్ణ పతకం వచ్చింది. కథ చెప్పిన విధానం, శైలి ఆయన ఒక అనుభవజ్ఞుడైన రచయితగా తీర్చిదిద్దింది.

నాన్నగారి రచనల స్ఫూర్తిని అభినందిచే నేను కూడా ఒక రచయిత్రిని.

గరిమెళ్ళ సూర్యకాంతి

సాహితీ సుమం

1-06-2025

రాజమండ్రి

# నాంది

ఆరడుగుల అందగాడు, కసరత్తులతో పెంచిన శరీరం. సూటి చూపు. మాటిమాటికీ కోరమీసం సరి చేసుకుంటూ దృఢంగా అడుగులు వేసుకుంటూ డి.జి.పి కార్యాలయం లోకి అడుగుపెట్టాడు ఎ.సి.పి. ఆనందమోహన్.

ఎమర్జెన్సీ గదిలో చాలా తక్కువమంది ఆఫీసర్లు కూర్చున్నారు.వాళ్ళ దృష్టి అంతా ఆనందమోహన్ మీద నిలచి ఉంది.

డి.జి.పి గంభీరంగా అన్నాడు- ‘‘మిస్టర్ ఆనందమోహన్, నీకు ఒపాగించే కేసు చాలా ముఖ్యమైనది. అందమైన ఆడపిల్లలుఅన్ని రకాల వయసు వాళ్ళు కిడ్నాప్ చెయ్యబడి విదేశాలకు ఎగుమతి చెయ్యబడుతున్నారు. ఈ మనిషి మాంసం అమ్మే దుకాణాలు పూర్వం దేశం లో విస్తారంగా ఉన్నా ఇంతవరకూ ఆంధ్రదేశం లో వ్యాపించలేదు. ఈ విషవృక్షం చాయలు ఆంధ్రదేశం లో అందునా సురక్షితమైన గోదావరి జిల్లాలు కోనసీమల్లో వ్యాపించడం బాధాకరం. అందుకే ఈ కేసు మీకు ఒప్పగిస్తున్నాను.’’

“ఇంటర్ పోల్ లో మీకున్న పేరు ప్రఖ్యాతల మూలంగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మిమ్మల్ని పంపమని ఇంటర్ పోల్ ని రిక్వెస్ట్ చేశారు.’’

“ఇందులో పెద్ద పెద్ద వాళ్ళు, రాజకీయ నాయకుల హస్తాలు కూడా ఉండచ్చు. మీకు అనేకరకాల బెదిరింపులు రావచ్చు. కాబట్టి మీరు ఎలాంటి చర్య తీసుకున్నా దానికి నా అంగీకారం ఉంటుంది. ఎవర్నీ లక్ష్యపెట్టకండి, ఏ ఒత్తిడికీ తల ఒగ్గకండి.మీరు డైరెక్టుగా నాకే జవాబుదారీ. డిపార్టుమెంటల్ గా మీరు సర్వ స్వతంత్రులు. ఈ అధికారం అన్ని పోలీస్ స్టేషన్లకూ పంపబడుతుంది. వీటికి సంబంధించిన సమాచారం, అనుమానిత వ్యక్తులూ మీ ముందున్న ఫైళ్ళలో ఉన్నాయి. ఇంకేమన్నా సందేహాలున్నాయా?”

“నో సర్.” ఆనందమోహన్ స్టిఫ్ గా సెల్యూట్ చేశాడు. చేతిలో ఫైల్సుతో,టోపీతూ ముందుకు కదిలాడు.

“ఆ చూడండి ఆనందమోహన్, ఏదన్నా చర్య తీసుకునే ముందు మాత్రం నాకు వ్యక్తిగతంగా సమాచారం ఇవ్వడం మర్చిపోకండి.”

ఇదో పితలాటకం. సినిమాల్లోలాగ నాలుగు ఫైటింగులు, మూడు చేజ్ లూ లాగ ఉండదు. అన్నీ పట్టుకున్న తర్వాత వస్తుంది. రాజకీయ వత్తిడి.లోపల చిరాకనిపించినా తలవూపి బయటకు నడిచాడు ఆనందమోహన్.

డి.జి.పి గారికి తెలుసు ఆనందమోహన్ కు పని అప్పగించడం అంటే యుద్ధం లో  బాంబింగ్ అంత ప్రమాదం అని. అతను ఎవరిమాటా వినడు, ఆచరించడు, చెప్పడు.

# రచయిత పరిచయం



**పేరు:** నందుల వెంకటేశ్వర రావు

**జననం:** 14 ఏప్రియల్ 1946

**వృత్తి:** మేనేజర్ (రిటైర్డు) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**వ్యావృత్తి:** రచనావ్యాసంగం

**అభిరుచులు:** అరవై ఏళ్ళ నుండి హస్తసాముద్రికం,సంఖ్యా శాస్త్రంలో అవిరళ క్రుషి.

**సంసారగీతం:** ఇద్దరు అబ్బాయిలు,ఒక అమ్మాయి,7 గురు మనుమరాళ్ళు, ఇద్దరు మునిమనవలు.

**రచనావ్యాసంగం:** 350 కథలు, 3 నవలలు 3 నాటకాలు, 14 నాటికలు, వందలాది కవితలు

**పురస్కారాలు:** 1970 లో అక్కినేని లిటరరీ ఎవార్డులు, కథా రచనల్లో స్వర్ణ పతకం, అనేక పోటీల్లో మొదటి, రెండవ, మూడవ బహుమతులు

Selfypage Developers Pvt Ltd

E-ISBN: 978-93-7020-089-0

MRP Rs. 240/-